epaper.republichindustan.in
REPUBLIC HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక
RNI REG.NO. TELTEL/2021/83468
సంపుటి : 5 సంచిక : 320
గురువారం | 12.12.2024 | హైదరాబాద్ www.republichindustan.in




# 10వ ఆసియా పసిఫిక్ బధిరుల క్రీడలు 2024లో చరిత్రాత్మక ప్రదర్శన చేసిన భారత బృందానికి ప్రధాని అభినందనలు



కౌలాలంపూర్‌లో జరిగిన 10వ ఆసియా పసిఫిక్ బధిరుల క్రీడలు 2024లో చరిత్రాత్మక ప్రదర్శన కనబరిచిన భారత బృందాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ ఈ రోజు అభినందించారు.

సామాజిక మాధ్యమం "ఎక్స్" లో ప్రధాని ఇలా పేర్కొన్నారు:

"కౌలాలంపూర్లో జరిగిన 10వ ఆసియా పసిఫిక్ బధిరుల క్రీడలు-2024లో చారిత్రక ప్రదర్శన చేసిన భారత బృందానికి శుభాకాంక్షలు! ప్రతిభావంతులైన మన క్రీడాకారులు అసాధారణ రీతిలో 55 పతకాలను సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. ఇది క్రీడల్లో భారత దేశం కనబరిచిన అత్యుత్తమ ప్రదర్శన. ఈ అద్భుతమైన ప్రదర్శన యావత్ దేశానికి, ముఖ్యంగా క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారికి స్ఫూర్తిగా నిలిచింది".

# డిసెంబర్ 11న సుప్రసిద్ధ తమిళ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతి సాహితీ సర్వస్వాన్ని విడుదల చేయనున్న ప్రధానమంత్రి



**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఢిల్లీ :**

సుప్రసిద్ధ తమిళ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతి సాహితీ సర్వస్వాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసంబర్ 11న (రేపు) మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో న్యూఢిల్లీ నంబర్ 7, లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద విడుదల చేస్తారు.

సుబ్రహ్మణ్య భారతి రచనలు ప్రజల్లో దేశభక్తిని జాగృతం చేసి, సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్య భాషలో భారతీయ సంస్కృతి వైభవాన్ని, ఆధ్యాత్మిక వారసత్వాన్ని వారికి పరిచయం చేశాయి. శీని విశ్వనాథన్ కూర్చి, సంపాదకత్వం వహించిన 23 సంపుటాల 'భారతి' సాహితీ సర్వసాన్ని అలయన్స్ పబ్లిషర్స్ ప్రచురించారు. ఈ ప్రచురణలో సుబ్రహ్మణ్య భారతి రచనల గురించిన వివరణలు, పత్రాలు, నేపథ్యం, తాత్వికపరమైన విశ్లేషణలు సహా సమగ్ర వివరాలు అందుబాటులోకి వస్తాయి.

# గీతా జయంతి ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



బుధవారం రోజు గీతా జయంతి. ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర గ్రంథానికి ఎంతటి ప్రాముఖ్యం ఉన్నదీ ప్రధానంగా చాటిచెబుతున్న ఒక చిన్న వీడియోను కూడా శ్రీ నరేంద్ర మోదీ ఈ సందర్భంగా పంచుకొన్నారు. ప్రధాని ఒక సందేశాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పొందుపరుస్తూ, ఇలా పేర్కొన్నారు: "గీతా జయంతి సందర్భంగా దేశ ప్రజలందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతీయ సంస్కృతి, అధ్యాత్మ, పరంపరల విషయంలో మార్గదర్శకంగా నిలుస్తున్న దివ్య గ్రంథ ప్రబోధం మనకు అందింది ఈ రోజునే అని మనం భావిస్తూ కర్మయోగ మార్గాన్ని చూపించాలని నేను జరుపుకొంటున్న ఈ పవిత్ర ఉత్సవం ప్రతిఒక్కరికీ ఆకాంక్షిస్తున్నాను. జై శ్రీ కృష్ణ".

---

# నైపుణ్యత తో కూడిన పనితనాన్ని ప్రదర్శించాలి: జిల్లా ఎస్పీ

- నూతన సివిల్ పోలీస్ కానిస్టేబుల్ కు శిక్షణ కార్యక్రమం.
- నూతన కానిస్టేబులకు దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం
- మూడు బ్యాచులకు గాను వారం రోజులపాటు శిక్షణ.
- శిక్షణలో స్టేషన్ నిర్వహణ, స్టేషన్ విధులపై, సమగ్ర అవగాహన సందేహాల నివృత్తి.



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : నూతనంగా ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన సివిల్ కానిస్టేబుల్ లకు ఈరోజు నుండి శిక్షణ కార్యక్రమాలు మొదలవుతాయి, ఈ కార్యక్రమం మొదటి రోజు శిక్షణ కానిస్టేబుల్ లకు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ మార్గ నిర్దేశం అందించారు. జిల్లాకు విచ్చేసిన నూతన సివిల్ కానిస్టేబుల్ లకు మూడు బ్యాచులుగా విభజించి ప్రతి బ్యాచ్కు వారం రోజులపాటు, రానున్న నెల రోజులలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా వారు పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్లో ఉండే విధులు, సాంకేతిక పరిజ్ఞానం యొక్క వినియోగం, ఎలాంటి సందేహాలున్న వాటిని పరిష్కరించే దిశగా ముగ్గురు నిష్ణాతులైన అధికారులను నియమించి శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. సిబ్బంది అందరూ నైపుణ్యతతో కూడిన పరిజ్ఞానాన్ని నేర్చుకొని వారి పనితనాన్ని ప్రదర్శించి వారికి కేటాయించిన విధులు ఉత్తమమైన ప్రతిభ కనబరచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తించే క్రమంలో ప్రతిరోజు మీకు ఒక నూతన విషయాన్ని తెలుసుకునే సంఘటనలు ఎదురవుతాయని వాటన్నింటినీ అధిగమించి ఉత్తమమైన పోలీసులుగా జిల్లా కీర్తిని పెంపొందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు ఉండే రిసెప్షన్, పిటిషన్ మేనేజ్మెంట్, బ్లూ కోర్ట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్స్ చెకింగ్, హిస్టరీ షీట్ లో ఏర్పాటు, డయల్ హండ్రెడ్ అలాంటి వాటిని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అత్యాధునిక సదుపాయాలతో కూడిన అప్లికేషన్లను వినియోగించి సులభతరంగా నేరస్తులను, వారి మనుగడను గమనించవచ్చని తెలిపారు.

3 లో




4 లో




# సరిహద్దు ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకును పూర్తిగా రూపుమాపాలి - జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ :** నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకుని ముందస్తు సమాచారాన్ని రాబట్టాలి.

5S విధానాన్ని అమలుపరుస్తూ, రికార్డులను నవీకరిస్తూ ఉండాలి.

2 లో

# రాష్ట్రంలో మూడు రోజులు పొడి వాతావరణం.. అక్కడక్కడ జల్లులు



రాష్ట్రంలో మూడు రోజులు పొడి వాతావరణం.. అక్కడక్కడ జల్లులు బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. దీని ప్రభావంతో ఎపిలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఇటు తెలంగాణలో ఈ రోజు , నేడు ( గురువారం) పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలో ప్రధానంగా తూర్పు, ఈశాన్య దిశల నుండి ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. రాబోయే రెండు మూడు రోజులు అక్కడక్కడ జల్లులు కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గుర్తించదగిన స్థాయికి పడిపోతాయని హెచ్చరించింది.

# రిమ్స్ ఆయుష్ శాఖ ఆదిలాబాద్ లో యోగా హాల్ ప్రారంభించిన కలెక్టర్



**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ ;** రిమ్స్ ఆయుష్ శాఖ ఆదిలాబాద్ లో యోగా హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా యోగ అధ్యాపకులు వేసినటువంటి ఆసనాలను , వాటి వాళ్ళ కలిగే ఉపయోగాలను గురించి తెలుసుకొని, ఇటువంటి కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో నిర్వహిస్తే బాగుండునని అభిప్రాయపడి, విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆలోచించి ప్రస్తుతము ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య పాఠశాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు యోగా అమలు చెయ్యవలసిందిగా రిమ్స్ ఆయుషి శాఖ ఆదిలాబాద్ వారికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు .

ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్. ఎస్. వాణి సీనియర్ మెడికల్ ఆఫీసర్ కు సూచనలను అందించారు. ఆదిలాబాద్ జిల్లాలోని మొత్తం 22 మంది యోగా శిక్షకులను నియమించినట్లు డాక్టర్ ఎస్ వాణి తెలిపారు.

జిల్లా కలెక్టర్ సూచన మేరకు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆయుష్ ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ప్రీతల్ రాథోడ్ తేదీ 04/12/2024

ఆదిలాబాద్ జిల్లా లో వివిధ మండలాల్లో 133 రెసిడెన్షియల్ , పాఠశాలల్లో యోగా సెషన్ల కోసం నుండి 10/01/2025 వరకు పై పాఠశాలలకు రోస్టర్ తయారు చేశారు. పాఠశాలల సెషన్ పాఠశాల చివరి వ్యవధిలో అంటే మధ్యాహ్నం 3.45 గంటల నుండి 4.30 P M వరకు


3 లో

# విగ్రహాలపై ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా?..!!

— సీఎం రేవంత్రెడ్డికి మాజీమంత్రి హరీశ్రావు

రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ ; విగ్రహాల మీద ఉన్న ధ్యాస విద్యార్థుల మీద లేదా?అని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి హరీశ్రావు ప్రశ్నించారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకో వడంపై ఉన్న ధ్యాస, పిల్లల భవిష్యత్తుపై లేదా?అని మంగళవారం ఒక ప్రకటనలో అడిగారు. రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు?అని ఆయన ప్రశ్నించారు. పది రోజులు కాకముందే వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆస్పత్రి పాలైన దుస్థితి ఉందని తెలిపారు.

సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఇంకెంత దారుణ పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం దుర్మార్గమని విమర్శించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్రెడ్డి మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలనీ, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని అడిగారు.



3 లో

## మంచిర్యాల: 101 మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు



RIPABLIK మంచిర్యాల జిల్లాలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి అయినట్లు డీఎంహెచ్ఓ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన పక్షోత్సవాల్లో భాగంగా 101 మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలిపారు. మంచిర్యాల 33, బెల్లంపల్లి 38, చెన్నూరు 30 మంది మగవారికి చేసినట్లు వెల్లడించారు. ఆపరేషన్లు చేసుకున్న వారికి ప్రతిరోజు సిబ్బంది వారిని పరిశీలించాలని సూచించారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



రిపబ్లిక్ హిందుస్థాన్ , వరంగల్: జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 14 న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునన్నారు.

మొదటి పేజి తరువాయి భాగం

భీంపూర్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

స్టేషన్ రికార్డులు,రిసెప్షన్, పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది డ్రిల్, కిట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు భీంపూర్ మండల కేంద్రంలోని భీమ్పూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ తనిఖీ చేయడం జరిగింది. మొదటగా స్టేషన్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి, సిబ్బంది యొక్క కిట్ లను పరిశీలించడం జరిగింది. తదుపరి స్టేషన్ ఆవరణను పరిశీలించి ప్రతిరోజు పరిశుభ్రతతో స్టేషన్ పరిసరాలను ఉంచుకోవాలని తెలియజేశారు. స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటడం జరిగింది. తదుపరి స్టేషన్ సిబ్బంది ద్వారా స్క్వాడ్ డ్రిల్లు ను తీసుకొని వారి కవాతును పరిశీలించారు. తదుపరి స్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను, స్టేషన్ రికార్డులను, పోలీస్ స్టేషన్ నిర్వహణ, ఫైల్ ల నిర్వహణ, సిబ్బంది విధులు, వర్టికల్స్ అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. స్టేషన్లో నమోదైన ప్రతి ఒక్క కేసు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల వ్యవహరించే తీరును పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను



స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు నిర్వహణపై సిబ్బందికితక సూచనలు చేయడం జరిగింది. భీంపూర్ పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర సరిహద్దుతో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తూ గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని సూచించారు. ముందస్తు సమాచారాన్ని తెలుసుకొని శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ డి సాయినాథ్, ఎస్ఐలు పురుషోత్తం, బీంపూర్ ఎస్సై కలీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీపం-2 పథకంలో 80.37 లక్షల సిలిండర్ల బుకింగ్



రిపబ్లిక్ హిందుస్థాన్ , అమరావతి దీపం-2 పథకంలో 80.37 లక్షల సిలిండర్ల బుకింగ్ ఆంధ్రప్రదేశ్ : దీపం-2 పథకంలో 80.37 లక్షల ఉచిత సిలిండర్లు బుక్ చేసుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇందులో 62.30 లక్షల సిలిండర్లు డెలివరీ చేశామని, వారి ఖాతాల్లో రూ.463.82 కోట్లు జమ చేశామని వివరించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బుక్ చేసుకున్న వెంటనే పట్టణ ప్రాంతాల్లో 24 గంటలు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో సిలిండర్ డెలివరీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 48 గంటల్లో రాయితీ సొమ్ము జమ చేస్తున్నట్లు తెలిపారు.

## రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆదిలాబాద్ లో ఉచిత న్యూరో సేవలు ప్రారంభం

- సర్జరీ శస్త్రచికిత్స లు ప్రారంభం

**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆదిలాబాద్ యందు ఉచిత న్యూరో సేవలు ప్రారంభం అయినట్లు రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ .
రామోజీవార్ సంతోష్ వయస్సు 45, ఆదిలాబాద్ జిల్లా వాస్తవ్యులు, గత సంవత్సరము నుండి ఆ వ్యక్తి నడవడము లో మరియు కూర్చొని లేవడములో ఇబ్బంది పడుతూ నడుము సంబంధిత వ్యాధి తో బాదపడుతున్నాడు, ఆ వ్యక్తి రిమ్స్ సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి కి వచ్చి న్యూరో సర్జరీ ప్రత్యేక వైద్య నిపుణుడైన డా విజయ్ మోహన్ రాజు గారికి చూయించడము జరిగినది అట్టి వ్యక్తిని వైద్యుడి సలహా ప్రకారము సిటీ స్కాన్ తీయించి వ్యాధిని నిర్దరించడమైనది దీనిని వైద్య భాషలో Lumbar degenerative spine disease (Lumbar canal stenosis) అంటారు, అట్టి వ్యక్తి కి మరియు వారి కుటుంబ సభ్యులకు వివరించడము జరిగినది మరియు అట్టి వ్యక్తి కి రిమ్స్ సూపర్ స్పెలిటీ ఆసుపత్రి యందు గల అత్యాధునిక వైద్య పరికరాలతో తేదీ 26.11.2024 రోజున సర్జరీని (Lumbar laminectomy & excision of hypertrophied ligamentum flavum) విజయవంతముగ చెయ్యడము జరిగినది.
2). శ్రీమతి నైతం లక్ష్మి బాయి, పాలసీ-కె గ్రామము తలమడుగు మండల్, ఆదిలాబాద్ జిల్లా వాస్తవ్యులు, ఆమెకి అనుకోకుండా తలకు దెబ్బతలగడము వలన కుటుంబ సభ్యులు అత్యవసరంగా రిమ్స్ ఆదిలాబాద్ కి తీసుకరావడము జరిగినది ఆమె పూర్తిగా స్పృహ కోలుపోవడము జరిగినది ( GCS- E1V1M2 (4/15) గుర్తించడమైనది, వెంటనే ఆమెని రిమ్స్ సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి లో అడ్మిషన్ చేయడము జరిగినది, ఆమెకి అత్యవసరము గ సర్జరీ చెయ్యడము మరియు పూర్తిగా కోలుకోవడము జరిగినది (GCS బాగా మెరుగుపడిGCS= E4V5M6(15/15)) న్యూరో సర్జరీ ప్రత్యేక వైద్య నిపుణుడైన డా విజయ్ మోహన్ రాజు గారికి చూయించడము జరిగినది ఆమెకి వైద్యుడి




సలహా ప్రకారము సిటీ స్కాన్ తీయించి వ్యాధిని (Left fronto-temporo-parietal LARGE EXTRADURAL HEMATOMA ( EDH ) of size 10.4×4 cm with mid-line shift of 1.4 cm to right side with TRANSTENTORIAL LEFT UNCAL HERNIATION & MID-BRAIN COMPRESSION) నిర్దరించడమైనది, ఆమె మెదడులో రక్తము గడ్డ కట్టడము వలన అనారోగ్యానికి గురిఅయిందని గుర్తించి వెంటనే ఆమెకు అత్యవసరంగా సర్జరీ చెయ్యడము జరిగినది, దీనిని వైద్య భాషలోLeft fronto-temporo-parietal CRANIOTOMY & EVACUATION OF EXTRA DURAL HEMATOMA అంటారు.
ఈ సందర్భముగా రిమ్స్ డైరెక్టర్ డా .రాథోడ్ జైసింగ్ గారు శస్త్ర చిక్కిత్స లను రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆదిలాబాద్ యందు చెయ్యడము చాలా ఆనందముగా ఉంది అని తెలుపడము జరిగినది మరియు ఈ యొక్క శస్త్ర చిక్కిత్స చేసినటువంటి వైద్యులకు మారియు O.T వైద్య సిబ్బంది మరియు సహాయ సిబ్బందిని అభినందించడము జరిగినది. భవిష్యత్తులో రిమ్స్ ఆదిలాబాద్ యందు ఇలాంటి మరెన్ని అరుదైన శస్త్ర చిక్కిత్స లను చేయడము జరుగుతుందని తెలపడము జరిగినది, ఇటువంటి అవకాశాన్ని ఆదిలాబాదు జిల్లా వాసులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా, రిమ్స్ ఆదిలాబాద్ యందు ఉచితముగా వైద్య సేవలను పొందగలరని తెలిపారు .

## ఆరోగ్య పాఠశాల కార్యక్రమం పై సమీక్షా సమావేశం

రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో భాగంగా బుధవారం వైద్యాధికారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

బుధవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా phc మెడికల్ ఆఫీసర్లు, Meos, RBSK అధికారులు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, రిసోర్సుపర్సన్స్, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల లో శ్రీకారం చుట్టిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని, నవంబర్ 14 న ప్రారంభించి నాలుగు వారాల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమం లో దీనిద్వారా విద్యార్థుల్లో మంచి మార్పులు చోటుచేసుకున్నాయని, ఈ సందర్భంగా ఇంకా నాలుగు వారాల పాటు దీనిని పొడగించి , మార్పులు చేర్పులు చేసి మరికొన్ని కొత్త ఆరు సూత్రాలను రూపొందించి విద్యార్థుల్లో ఆరోగ్యాన్ని



మెరుగు పరచడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు .

ఈ సందర్భంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో మొదటగా వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఒత్తిడి నివారణ, మాదక ద్రవ్యాలు, సీజనల్ వ్యాధుల పై విద్యార్థుల్లో మంచి అవగాహన కలిగి మంచి మార్పులు జరిగాయని, ఈ క్రమం లో విద్యార్థుల ఆరోగ్యం పై



దృష్టి సారించి, ప్రతీ వారం ఒక్కొక్క సబ్జెక్టు వారిగా కళ్లు వాటి సంరక్షణ,మంచి నిద్రతో కళ్లకు విశ్రాంతి, నిర్లిప్త పరిస్థితుల్లో జాగ్రత్తలు, పిల్లల్లో సాధారణ కంటి సమస్యలు ఈ అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
అలాగే ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో భాగంగా ప్రతీ రోజు పాఠశాలల్లో 6 వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులకు కమ్యునికేషన్ నైపుణ్యాలు, పిల్లల విశ్వాసం, ఇంటర్నెట్ భద్రత, ప్రాముఖ్యత, ఇంటర్నెట్ వ్యసనం, అధిగమించే వ్యూహాలు, రీల్ లైఫ్, రియల్ లైఫ్, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రతీ ఒక్క విద్యార్థి ని స్టూడెంట్ చాంపియన్ గా తయారు చేయాలని, వారి లో ఉన్న టాలెంట్ ను వెలికి తీయాలని పేర్కొన్నారు.
అలాగే ప్రతి పాఠశాలల్లో యోగ చివరి పిరియడ్ లో నేర్పించడం జరుగుతుందని, విద్యార్థులతో పాటు PET లు కూడా పాల్గొనాలని, విద్యార్థులు సరిగా నేర్చుకుంటున్నారా లేదా పర్యవేక్షించాలని అన్నారు.

10వ తరగతి విద్యార్థుల కొరకు రూపొందించిన అభ్యాస దీపికలు సద్వినియోగ చేసుకునేలా అధ్యాపకులు చూడాలని , విద్యార్థులు మంచి అలవాట్లు మెరుగు పరుచుకొని, ఆదర్శంగా నిలిచేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆన్నారు.

.

## ప్రయాణించే డ్రోన్ ట్యాక్సీ..12వ తరగతి విద్యార్థి అద్భుత ప్రతిభ!



మనిషి ప్రతిభ ఎవరి సొంతం కాదనే నానుడిని నిజం చేసి నిరూపించాడు 12వ తరగతి విద్యార్థి. గ్వాలియర్‌కు (MP)కి చెందిన మేధాన్ష్ త్రివేది ఐదేళ్లపాటు శ్రమించి ఓ బుల్లి డ్రోన్‌ను తయారు చేశాడు. అంతటితో సంతృప్తి చెందని అతడు ఎక్కువ మంది ప్రయాణించే డ్రోన్ ట్యాక్సీ తయారీ చేశాడు. దీనికి MLDT 01 అని పేరు పెట్టారు. ఇది 60kmph వేగంతో 80kgs బరువు గల వ్యక్తిని ఆరు నిమిషాల పాటు గాల్లో మోయగలగదు. 3 నెలల పాటు శ్రమించి రూ.3.5లక్షల వ్యయంతో ఈ డ్రోన్‌ను సృష్టించారు.

## జబర్దస్త్ టు కేబినెట్.. నాడు రోజా, నేడు నాగబాబు

**రిపబ్లిక్ హిందుస్థాన్ , అమరావతి :** జబర్దస్త్ TO కేబినెట్.. నాడు రోజా, నేడు నాగబాబు

ఏపీ రాష్ట్ర కేబినెట్‌లో జనసేన నేత నాగబాబు చేరిక ఖరారైంది. త్వరలో ఆయన ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. మాజీ మంత్రి, వైసీపీ నేత రోజాతో పాటు జనసేన సేత నాగబాబు ఒకప్పుడు జబర్దస్త్ కామెడీ షోకి జడ్జీలుగా వ్యవహరించిన విషయం తెలిసిందే. వేర్వేరు ప్రభుత్వాల్లో ఇద్దరూ రాజకీయాల్లో అవకాశం దక్కించుకున్నారు. అప్పట్లో నాగబాబు, రోజా మధ్య మంచి సంబంధాలే ఉండేవి. కానీ రాజకీయంగా విబేధాలు తలెత్తాయి.





మొదటి పేజి తరువాయి భాగం

అదేవిధంగా గత సంవత్సరాల నుండి నేర నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తున్న బీట్ పద్ధతిని ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా తెలుసుకొని నేర్చుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారిగా గ్రామాలను సందర్శిస్తూ ప్రజలలో సత్సంబంధాలను మెరుగుపరుచుకొని సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని తెలిపారు. గ్రామం నందు ఎలాంటి పరిస్థితి ఏర్పడిన వెంటనే పోలీసులకు సమాచారాన్ని తెలియజేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిఘా వ్యవస్థ పటిష్టం కావాలంటే మానవ సమాచారంతోపాటు సోషల్ మీడియా లో కూడా ముఖ్య పాత్రను పోషిస్తూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రజలతో సంతసంబంధాలను ఏర్పాటు చేసుకున్నప్పుడు ఎలాంటి సందర్భంలోనైనా చాకచక్యంగా వ్యవహరిస్తూ శాంతి పద్ధతులను సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ప్రజలలో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తూ 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై అత్యవసర సమయాలలో స్పందించాలని తెలియజేయాలన్నారు. పోలీస్ స్టేషన్ సమాచార వ్యవస్థపై పూర్తి పరిజ్ఞానాన్ని తెలుసుకొని అత్యవసర సమయాలలో వినియోగించే విధంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా సి పీ ఆర్, కోర్టు డ్యూటీ, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, పోలీసు విధులు, లాంటి వాటిపై ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. డాక్టర్లచేత, లాయర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సైకాలజిస్టులు, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ ద్వారా నూతన సిబ్బందికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకటి, ఎస్సై ముజాహిద్, శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజి తరువాయి భాగం

### రిమ్స్ ఆయుష్ శాఖ ఆదిలాబాద్ లో యోగా హాల్ ప్రారంభించిన కలెక్టర్

నిర్వహించబడును.

క్రమబద్ధముగా యోగ చెయ్యడము వలన ప్రతి ఒక్కరి యొక్క జీవనశైలి మెరుగు పడడము జరుగుతుంది మరియు ఈ క్రింది లాభాలు పొందగలరు. పెరుగుతున్న పిల్లలు/ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఆయుష్ డిపార్ట్మెంట్ రిమ్స్ ఆదిలాబాద్ ఆసనాలు, ప్రాణాయామాలను రూపొందించింది. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం 12 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థిని కలిగి ఉన్నందున మా యోగా శిక్షకులు యుక్తవయస్సు సమస్యలు, సక్రమంగా లేని పీరియడ్స్, రక్తహీనత, పిసిఒడి వంటి సమస్యలను ఎదుర్కోవటానికి ఆడ మరియు మగ విద్యార్థులకు ప్రత్యేక ఆసనాలను నేర్పించబడును.

ఈ రోజుల్లో విద్యార్ధులు ఎక్కువ సమయం స్క్రీన్ పైనే గడిపి ప్రపంచానికి దూరమవుతున్నారు. వారి క్యారియర్ అధ్యయనంపై ఆసక్తిని కోల్పోతారు, విద్యపై వారి ఏకాగ్రత తగ్గుతుంది. యోగా వారి ఏకాగ్రత, ఆరోగ్యం, మెరుగుపరచడం ద్వారా వారి జీవిత చక్రాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. యోగా వ్యాధుల నుండి ఉపశమనం పొందడమే కాకుండా వారి దైనందిన జీవితంలో శారీరక, మానసిక, మానసిక సంతులనాన్ని సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. సౌకర్యవంతమైన శరీరాన్ని అభివృద్ధి చేయడం ద్వారా యోగా శారీరకంగా సహాయపడుతుంది. వారి ప్రధాన బలం, సమతుల్యత మరియు సమన్వయాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ మరియు శ్రేయస్సును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

మనస్సు ఆలోచనలను నియంత్రించడంలో యోగ సహాయపడుతుంది, భావోద్వేగాలు సమతుల్యతతో జ్ఞాపకశక్తిని, అభిజ్ఞా నైపుణ్యాన్ని మెరుగుపరుస్తుంది మంచి నిద్ర, ఆత్మగౌరవం, వ్యక్తిత్వ వికాసానికి ఎలా సహకరించాలో యోగా సహాయపడుతుంది.

ముఖ్యముగా యోగా శిక్షకులు 45 నిమిషముల సెషన్ లో పాల్గొంటారు,



ఇందులో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి తాడాసన, వృక్షాసన, త్రికోణాసనం మొదలైన వాటితో పాటు, ఎత్తు పెరుగుదలకు సహాయపడే కూర్చున్న ఆసనాలు వజ్రాసనం అజీర్ణం, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి జీర్ణవ్యవస్థలో సహాయపడుతుంది. ప్రత్యేకముగా మహిళా విద్యార్థులు కు ఋతు చక్రము లో వచ్చు ఒత్తిడిని తగ్గించడములో, బొడ్డు కొవ్వును తగ్గించడం మొదలైనవి భుజంగసనం, ధనుర్ ఆసనాలు వంటి ప్రవృత్తి భంగిమలు మెడ నొప్పి వెన్నునొప్పి వంటి గర్భాశయ మరియు నడుము సమస్యలకు సహాయపడతాయి, నౌకాసన, సుప్త మస్త్యేందాసన, వంటి భంగిమలు విశ్రాంతికి సహాయపడతాయి, వెన్ను కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందడంలో ఒత్తిడిని కలిగిస్తాయి, సూర్యనమస్కారం బరువు తగ్గడంలో సహాయపడుతుంది, శారీరక మానసిక సమతుల్యత, హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది, హృదయ సంబంధ వ్యాధుల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.

ప్రాణాయామ శ్వాస టెక్నిక్. అంటే శ్వాస యొక్క రిథమ్పై దృష్టి సారించడం సానుభూతి పారాసింపథెటిక్ వ్యవస్థను సక్రియం చేస్తుంది, అనులోమ విలోమ, నాడిసోదన, బస్త్రికా, శ్వాసకోశ వ్యవస్థ, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది

డా. ఆర్. జైసింగ్, డైరెక్టర్ రిమ్స్ ఆదిలాబాద్ గారు వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని పిల్లలందరూ ఉపయోగించు కోవాలని, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రిమ్స్ ఆయుష్ టీం వారికీ ఈ కార్యక్రమానికి ముందుండి మార్గ దర్శనము చేసినటువంటి గౌరవ శ్రీ రాజర్షిషా జిల్లా కలెక్టర్ , మేజిస్ట్రేట్ ఆదిలాబాద్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది.

## ఈ నెల చివరి నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి

- **గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**
- **డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి**
- **సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, డేటా ఎంట్రీ ల పై వీడియో కాన్ఫరెన్స్**




రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా



నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని, 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటవెంట పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందే దిశగా కృషి చేయాలని అన్నారు. హస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీన డైట్ చార్జీల పెంపు లాంచింగ్ తో పాటు పలు కార్యక్రమాలు ఇంఛార్జి మంత్రి సీతక్క తో ప్రారంభించడం జరుగుతుందని, అందుకు ఆన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.

గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, ఈసారి అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాల్ లో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com

www.republichindustan.in
WORLD WAR NEWS

# సిరియాలో ఏం జరుగుతోంది ...

అమెరికా, ఇజ్రాయెల్‌ల 'కంట్రోల్ రూం'లో సిరియా కుట్ర పన్నిందిసిరియాలో బషర్ అల్-అస్సాద్ పాలన పతనానికి అమెరికా మరియు ఇజ్రాయెల్ నేరుగా బాధ్యత వహించాలని ఇరాన్ యొక్క సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అన్నారు. ఇందులో పరోక్షంగా టర్కీ ప్రమేయం కూడా ఉందన్నారు.ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ IR-NA ప్రకారం, డిసెంబర్ 11 న, అయతుల్లా అలీ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో ఒక బహిరంగ ప్రసంగంలో ఇలా అన్నారు, "సిరియాలో ఏమి జరిగినా అది అమెరికన్-జియోనిస్ట్ ప్రణాళిక ఫలితమే అనడంలో సందేహం లేదు."ఆయన నేరుగా టర్కీ పేరు చెప్పలేదు కానీ, “ఇందులో పొరుగు దేశం కూడా తన పాత్రను పోషించింది మరియు ఇప్పటికీ చేస్తోంది” అని అన్నారు. దీనిని అందరూ చూస్తున్నారు. కానీ ప్రధాన నేరస్థులు, కుట్రదారులు మరియు ఈ మొత్తం ప్రణాళికను అమలు చేసినవారు అమెరికా మరియు జియోనిస్ట్ పాలనచే నిర్దేశించబడ్డారు.దీనికి సంబంధించిన ఆధారాలు మా వద్ద ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సాక్ష్యం తర్వాత మనకు సందేహానికి కారణం లేదు.సిరియాలో, ఇస్లామిక్ తిరుగుబాటు సమూహం హయత్ తహ్రీర్ అల్-షామ్ నవంబర్ 27న అసద్ ప్రభుత్వ దళాలపై పెద్ద దాడిని ప్రారంభించింది మరియు డిసెంబర్ 8 నాటికి వారు రాజధాని డమాస్కస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల తర్వాత అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ దేశం విడిచి రష్యాకు వెళ్లారు.ఇరాన్ సిరియాకు ముఖ్యమైన మిత్రదేశం. తిరుగుబాటుదారుల





దాడుల సమయంలో సిరియాకు అన్ని విధాలా సాయం చేస్తామని ఇరాన్ హామీ ఇచ్చింది.కానీ సిరియా సైన్యం తిరుగుబాటుదారులను ఆపడంలో విఫలమైంది మరియు బషర్ అల్-అస్సాద్ పాలన కూలిపోయింది.అమెరికా, ఇజ్రాయెల్ ప్రోద్బలంతో ఇదంతా జరిగిందనడంలో సందేహం లేదని ఖమేనీ అన్నారు.అతను చెప్పాడు, "సిరియాపై దాడి చేసే ప్రతి పక్షం వేర్వేరు లక్ష్యాలను కలిగి ఉంది. కొందరు భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటారు, అమెరికా ఈ ప్రాంతంలో తన స్థాపనను స్థాపించాలని కోరుకుంటుంది. వారిలో ఎవరూ తమ లక్ష్యాన్ని సాధించలేరో లేదో కాలమే చెబుతుంది."సిరియాలో అసద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరియు వ్యతిరేకంగా అనేక దేశాలు ఉన్నాయి. ఇరాన్, రష్యాలు అసద్ ప్రభుత్వానికి బహిరంగంగా మద్దతు ఇస్తుండగా, అమెరికా ఇప్పుడు అసద్ ప్రభుత్వ పతనానికి కారణమైంది.సిరియాలో ప్రస్తుత పరిణామాలలో ముఖ్యమైన పాత్రధారులుగా నిరూపించబడుతున్న దేశాల వ్యూహాన్ని పరిశీలించండి.

సిరియా అంతర్యుద్ధంలో అమెరికా వైఖరి చాలాసార్లు మారిపోయింది.ఒబామా ప్రభుత్వం బషర్ అల్-అస్సాద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సంస్థలకు ఆయుధాలు మరియు శిక్షణను అందించింది. అయితే, దాని ప్రభావం పరిమితమైంది. 2014లో ఆరోపించిన ఇస్లామిక్ స్టేట్‌పై US ఆర్మీ చర్య తీసుకుంది.ఈ సమయంలో, ఆమె కుర్దిష్ యోధులకు మద్దతు ఇవ్వడం కొనసాగించింది మరియు ఏదైనా తిరుగుబాటును అణిచివేసేందుకు వాయువ్య సిరియాలో ఉండిపోయింది.కానీ 2019 లో, అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా మంది అమెరికన్ దళాలను ఉపసంహరించుకున్నారు.

అయినప్పటికీ, 900 మంది అమెరికన్ సైనికులు ఇప్పటికీ అక్కడ ఉన్నారు.ఈ సైనికులు కుర్దుల నియంత్రణలో ఉన్న ఆయిల్ మైనింగ్ ప్రాంతంలో ఉన్నారు. ఇరాక్ మరియు జోర్డాన్‌లతో సిరియా సరిహద్దుకు సమీపంలో ఈశాన్య మరియు ఆగ్నేయంలో కూడా కొన్ని దళాలు ఉన్నాయి.ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ అని పిలవబడే వారిని ఎదుర్కోవడానికి అధికారికంగా తక్కువ సంఖ్యలో సైనిక బలగాలు ఉన్నప్పటికీ, అమెరికా దళాలు తూర్పు సిరియాలోనే ఉంటాయని అమెరికా ఇప్పటికే స్పష్టం చేసింది.బషర్ అల్-అస్సాద్ యొక్క "చారిత్రక" పతనం యొక్క వేగం మరియు ప్రాముఖ్యత అమెరికాను ఆశ్చర్యానికి గురి చేసింది. కానీ, అధ్యక్షుడు బిడెన్ కూడా దీనికి క్రెడిట్ తీసుకుంటున్నారు.తన ప్రకటనలో, అతను అమెరికా వ్యూహం ఫలితంగా సిరియాలో అసాధారణ అధికార బదిలీని వివరించాడు.దీని ద్వారా ఆ ప్రాంతంలో రష్యా మరియు ఇరాన్ పాత్ర ప్రాథమికంగా బలహీనపడిందని, ఇది బషర్ అల్-అస్సాద్ పాలనను అంతం చేయడంలో సహాయపడిందని ఆయన అన్నారు.కానీ వాస్తవమేమిటంటే, హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌కు మరియు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు ఇచ్చిన సైనిక మద్దతు సిరియాలో అస్సాద్ పాలనను అంతం చేయడంలో సహాయపడుతుందని అమెరికా అనుకోలేదు.సిరియాపై నిరంతరం దాడి చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైన్యాన్ని ఆదేశించారు.ఇజ్రాయెల్ హిజ్బుల్లా యోధులపై మరియు సిరియాలోని ఇరాన్ లక్ష్యాలపై వైమానిక దాడులు చేస్తోంది.ఇరాన్ నుండి హిజ్బుల్లాకు ఆయుధాలు పంపడానికి ఇజ్రాయెల్ అగ్రశ్రేణి హిజ్బుల్లా నాయకులు, ఆయుధ దుకాణాలు మరియు మార్గాలను లక్ష్యంగా చేసుకుంది.గత కొన్ని రోజులుగా, సిరియా సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ వందల కొద్దీ వైమానిక దాడులు చేసింది. ఇది గోలన్ హైట్స్‌లోని 'డిమిలిటరైజ్డ్ బఫర్ జోన్'లో తన దళాలను మోహరించింది.దీని కారణంగా, ఇజ్రాయెల్ నియంత్రణలో ఉన్న సిరియా ప్రాంతం పెరిగింది.తమ పౌరుల భద్రత కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. అయితే ఇజ్రాయెల్ తన పాత ప్రత్యర్థిని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తోందని ప్రజలు అంటున్నారు.ఈ దాడుల లక్ష్యాలు ఉత్తరాన అలెప్పో నుండి దక్షిణాన డమాస్కస్ వరకు సిరియన్ సైన్యం యొక్క ముఖ్యమైన స్థానాలు. వీటిలో ఆయుధాల గిడ్డంగులు, మందుగుండు సామగ్రి డిపోలు, విమానాశ్రయాలు, నౌకాదళ స్థావరాలు మరియు పరిశోధనా కేంద్రాలు ఉన్నాయి.సిరియాపై నిరంతరం దాడి చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్

నెతన్యాహు సైన్యాన్ని ఆదేశించారు.ఇజ్రాయెల్ హిజ్బుల్లా యోధులపై మరియు సిరియాలోని ఇరాన్ లక్ష్యాలపై వైమానిక దాడులు చేస్తోంది.ఇరాన్ నుండి హిజ్బుల్లాకు ఆయుధాలు పంపడానికి ఇజ్రాయెల్ అగ్రశ్రేణి హిజ్బుల్లా నాయకులు, ఆయుధ దుకాణాలు మరియు మార్గాలను లక్ష్యంగా చేసుకుంది.గత కొన్ని రోజులుగా, సిరియా సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ వందల కొద్దీ వైమానిక దాడులు చేసింది. ఇది గోలన్ హైట్స్‌లోని 'డిమిలిటరైజ్డ్ బఫర్ జోన్'లో తన దళాలను మోహరించింది.దీని కారణంగా, ఇజ్రాయెల్ నియంత్రణలో ఉన్న సిరియా ప్రాంతం పెరిగింది.

## ఇజ్రాయెల్ :

తమ పౌరుల భద్రత కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. అయితే ఇజ్రాయెల్ తన పాత ప్రత్యర్థిని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తోందని ప్రజలు అంటున్నారు.ఈ దాడుల లక్ష్యాలు ఉత్తరాన అలెప్పో నుండి దక్షిణాన డమాస్కస్ వరకు సిరియన్ సైన్యం యొక్క ముఖ్యమైన స్థానాలు. వీటిలో ఆయుధాల గిడ్డంగులు, మందుగుండు సామగ్రి డిపోలు, విమానాశ్రయాలు, నౌకాదళ స్థావరాలు మరియు పరిశోధనా కేంద్రాలు ఉన్నాయి.సిరియా అంతర్యుద్ధం అంతటా రష్యా అప్పటి అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్‌కు మద్దతు ఇస్తోంది. సిరియాలో తిరుగుబాటుదారులను అణిచివేసేందుకు రష్యా తన సైన్యాన్ని, యుద్ధ విమానాలను పంపింది.సిరియాలోని వైమానిక మరియు నావికా స్థావరాలలో రష్యా తన ఉనికిని కొనసాగించింది. ఈ ప్రాంతంలో సైనిక కార్యకలాపాలను నిర్వహించడానికి వీటిని ఉపయోగించారు.ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా ఈసారి అసద్ ప్రభుత్వానికి రష్యా సమర్థవంతంగా సహాయం చేయలేకపోయిందని విశ్లేషకులు భావిస్తున్నారు.అయినప్పటికీ, తిరుగుబాటుదారులను వెనక్కి నెట్టడానికి రష్యా సైన్యం అడపాదడపా వైమానిక దాడులు చేసింది, కానీ అవి విజయవంతం కాలేదు.అసద్ తన అధికారం పతనం తర్వాత రాజకీయ ఆశ్రయం కోసం రష్యా చేరుకున్నాడు.ఇరాన్రష్యన్ సైనికులు సిరియాలోని చెక్‌పాయింట్‌ను పర్యవేక్షిస్తున్నారు చిత్ర మూలం: గెట్టి ఇమేజెస్చిత్రం శీర్షిక సిరియాలో ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ సైనికులుమధ్యప్రాచ్యంలో ఇరాన్ 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్'లో ముఖ్యమైన సభ్యదేశంగా ఉంది. ఇది సిరియా మరియు



హిజ్బుల్లా, పాలస్తీనా తీవ్రవాద సంస్థ హమాస్ మరియు యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులతో సహా కొన్ని దేశాల నెట్‌వర్క్, ఇది ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తామని మరియు మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రభావాన్ని అంతం చేస్తామని ప్రతిజ్ఞ చేసింది.ఇరాక్ మరియు సిరియా అంతటా ఇరాన్ హిజ్బుల్లాకు ఆయుధాలను సరఫరా చేస్తుందని నమ్ముతారు. బదులుగా, హిజ్బుల్లా యోధులు అసద్‌కు మద్దతుగా తిరుగుబాటుదారులతో పోరాడుతున్నారు.ఈసారి కూడా, ఇరాన్

అస్సాద్ సైన్యానికి పూర్తి సహాయాన్ని అందజేస్తుందని వాగ్దానం చేసింది, అయితే ఇరాన్ యొక్క రివల్యూషనరీ గార్డ్స్ గణనీయమైన విజయం సాధించలేదు. రెండు మూడు రోజుల క్రితం ఇరాన్ సైనికులు వెనుదిరగడం కనిపించింది.సిరియాలో అసద్ ఓటమితో ఇరాన్‌కు పెద్ద దెబ్బ తగిలింది. అయితే అది ప్రస్తుతం ఇజ్రాయెల్‌తో వివాదంలో చిక్కుకుంది.అమెరికా దాడిలో హిజ్బుల్లా, హమాస్ మరియు ఇరాన్ యొక్క రివల్యూషనరీ గార్డ్ యొక్క కమాండర్లు చాలా మంది మరణించిన తరువాత, అతను అమెరికా మరియు ఇజ్రాయెల్‌పై తీవ్రంగా దాడి చేశాడు.సిరియా సింహాసనానికి చాలా మంది హక్కుదారులు, అస్సాద్ తర్వాత అధికారం ఎవరికి ఉంటుంది?10 డిసెంబర్ 2024రెబల్స్‌తో జరిగిన యుద్ధంలో సిరియా సైన్యం కొద్ది రోజుల్లోనే ఎలా ఓడిపోయింది9 డిసెంబర్ 2024సిరియా: 'విముక్తి' అయినప్పటికీ ఖైదీలు ఈ జైలు నుండి ఎందుకు బయటకు రాలేకపోతున్నారు?9 ఇలాంటిసమస్యలురష్యాఇజ్రాయెల్ అమెరికామధ్య తూర్పుసిరియాఇరాన్ అగ్ర ఇరాన్ వాదనలు: సిరియా కుట్ర అమెరికా మరియు ఇజ్రాయెల్ యొక్క 'కంట్రోల్ రూమ్'లో జరిగిందిఒక గంట క్రితంలైవ్, ఆఫ్ఘనిస్తాన్: ఆత్మాహుతి దాడిలో తాలిబాన్ ప్రభుత్వ మంత్రి ఖలీలుర్ రహ్మాన్ హక్కానీ మరణించారుసిరియా: ఇరాన్ బలహీనపడటం భారత్‌కు చేదువార్త కాదా?3 గంటల క్రితంతప్పక చదవాలిసిరియాలో సంతోషంగా ఉన్న ప్రజలుసిరియాలో అసద్ పతనం మరియు ఇజ్రాయెల్ దాడి గురించి అరబ్ దేశాలు ఏమి చెబుతున్నాయి?10 డిసెంబర్ 2024సిరియాలోని సెడ్నాయా జైలులో ఖైదీల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయిసిరియా: బిబిసి బృందం 'స్లాటర్‌హౌస్'గా అభివర్ణిస్తూ జైలుకు చేరుకున్నప్పుడు, వారు ఏమి చూశారు?10 డిసెంబర్ 2024భారతదేశం బంగ్లాదేశ్భారత్-బంగ్లాదేశ్ సమావేశం: మైనారిటీల భద్రత విషయంలో బంగ్లాదేశ్ వైఖరి ఎందుకు చర్చించబడింది?10 డిసెంబర్ 2024సౌందాల గ్రామం అహల్యానగర్ (అహ్మద్‌నగర్) జిల్లాభారతదేశంలోని ఒక గ్రామం, దుర్వినియోగం చేసే వారి నుండి జరిమానాలు వసూలు చేస్తారు.10 డిసెంబర్ 2024పాయల్ కపాడియాపాయల్ కపాడియా: గోల్డెన్ గ్లోబ్స్‌కు నామినేట్ అయిన మొదటి భారతీయురాలు ఎవరు?10 డిసెంబర్ 2024నటాలియా కావల్కాంటెబ్రెజిల్‌లోని అక్రమ గనుల్లో బంగారానికి బదులుగా సెక్స్10 డిసెంబర్ 2024సిరియాలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ సైనికులుమధ్యప్రాచ్యంలో ఇరాన్ 'యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్'లో ముఖ్యమైన సభ్యదేశంగా ఉంది. ఇది సిరియా మరియు హిజ్బుల్లా, పాలస్తీనా తీవ్రవాద సంస్థ హమాస్ మరియు యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులతో సహా కొన్ని దేశాల నెట్‌వర్క్, ఇది ఇజ్రాయెల్‌ను నాశనం చేస్తామని మరియు మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రభావాన్ని అంతం చేస్తామని ప్రతిజ్ఞ చేసింది.ఇరాక్ మరియు సిరియా అంతటా ఇరాన్ హిజ్బుల్లాకు ఆయుధాలను సరఫరా చేస్తుందని నమ్ముతారు. బదులుగా, హిజ్బుల్లా యోధులు అసద్‌కు మద్దతుగా తిరుగుబాటుదారులతో పోరాడుతున్నారు.ఈసారి కూడా, ఇరాన్ అస్సాద్ సైన్యానికి పూర్తి సహాయాన్ని అందజేస్తుందని వాగ్దానం చేసింది, అయితే ఇరాన్ యొక్క రివల్యూషనరీ గార్డ్స్ గణనీయమైన విజయం సాధించలేదు. రెండు మూడు రోజుల క్రితం ఇరాన్ సైనికులు వెనుదిరగడం కనిపించింది.సిరియాలో అసద్ ఓటమితో ఇరాన్‌కు పెద్ద దెబ్బ తగిలింది. అయితే అది ప్రస్తుతం ఇజ్రాయెల్‌తో వివాదంలో చిక్కుకుంది.అమెరికా దాడిలో హిజ్బుల్లా, హమాస్ మరియు ఇరాన్ యొక్క రివల్యూషనరీ గార్డ్ యొక్క కమాండర్లు చాలా మంది మరణించిన తరువాత, అతను అమెరికా మరియు ఇజ్రాయెల్‌పై తీవ్రంగా దాడి చేశాడు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com